# Inauguration of Language Documentation Studio at Dravidian University

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో భాషా డాక్యుమెంటేన్ స్టుడియో

తేది:22.10.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలోని భాషా శాస్త్ర విభాగంలో భాషా డాక్యుమెంటేషన్ స్టుడియో ఏర్పాటు చేయడం జరిగింది. యుజిసి వారి సౌజన్యంతో ఈ స్టుడియోని అత్యాధునికంగా అభివృద్ధి పరిచారు. దీనిని 22.10.2019న ఉదయం 11 గంటలకు ప్రముఖ భాషా శాస్త్రవేత్త ఆచార్య బి.రామకృష్ణారెడ్డి గారు, ద్రావిడ విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ స్టుడియో యొక్క ప్రధాన లక్ష్యం. అంతరించిపోతున్న భాషల పరిరక్షణ మరియు ప్రముఖుల ఉపన్యాసాల కోసం స్థాపించబడింది. అంతేకాకుండా ఇది పరిశోధకులు, విద్యార్థులు, గాయకులు మరియు కళాకారుల ఉపయోగార్థం ఈ స్టుడియో అధునాతన సౌకర్యాలతో తయారైంది. కనీస రుసుముతో ఈ స్టుడియో యొక్క సేవలను ఉపయోగించే సౌకర్యాలను అందరికి కల్పిస్తున్నారు. మీరు పాటలను, మాటలను, కథను రికార్డ్ చేయదలుచుకున్నట్లైతే తప్పకుండా ద్రావిడ వర్సిటీలోని భాషాశాస్త్ర శాఖలో CPeDL స్టుడియోను సందర్శించి ఉపయోగించుకోగలరు.

**CPeDL స్టుడియోలోని సౌకర్యాలు...**

- అంతరాయము లేని విద్యుత్ సరఫరా
- అధునాతనంగా నిర్మించిన నిశ్శబ్దమైన గది (ఎకో సిస్టమ్ రూమ్)
- మినీ హోమ్ థియేటర్, ప్రి వైవ్ థియేటర్
- అధునాతన సౌండ్ రికార్డర్ మరియు ఎనలైజర్ (Zoom h6 Handy recorder and Sony voice recorder)
- సౌండ్ మిక్సర్, సౌండ్ రికార్డింగ్, ఎడిటింగ్ సాఫ్ట్వర్, గోల్డ్ వేవ్, అవిడ్ మరియు డాక్టర్ స్పీచ్ మొదలైనవి.
- అవుట్‌డోర్ ఫీల్డ్ వర్క్ షూటింగ్ పరికరాలు



